# ఆరోగ్యమస్తు

## పేదల కోసం పెద్ద దవాఖాన

- సిద్దిపేటలో 27.24 ఎకరాల్లో నిర్మాణం
- జీ+5 పద్ధతిలో 1000 పడకల దవాఖాన సిద్ధం
- నిరుపేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం
- నేడు ప్రారంభించనున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా వైద్యాధికారులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న పేదలు

సిద్దిపేటలో నిర్మించిన వెయ్యి పడకల దవాఖాన





దవాఖాన గదులు

### జీ+5 విధానంలో దవాఖాన నిర్మాణం

సిద్దిపేట మెడికల్ కళాశాల ఆవరణంలో 27.24ఎకరాల్లో రూ.236 కోట్లతో 7లక్షల 7వేల 332 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1000 పడకలతో జీ+5 విధానంలో దవాఖానను నిర్మించారు. మెడికల్ కళాశాలలో 9 లిఫ్టులు, రెండు మెయిన్ కారిడారులు, రెండు ర్యాంపులు, 13మెట్ల మార్గాలతో పాటు మార్చురీ, బయోమెడికల్ వేస్ట్ యూనిట్, 12 ఆపరేషన్ థియేటర్లు, షాపింగ్ కాంప్లెక్స్ ఆయా విభాగాల ఐసీయూలను ఏర్పాటు చేశారు.

సిద్దిపేట, అక్టోబర్ 4 : పెద్దవైద్యం అనగానే మనకు వెంటనే గుర్తకు వచ్చేది హైదరాబాద్‌లోని కార్పొరేట్ దవాఖానలు. కార్పొరేట్‌ను తలదన్నేలా ప్రభుత్వం నిరుపేదలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకువస్తుంది. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతి జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటుచేసి, దానికి అనుబంధంగా బోధన దవాఖానాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. సిద్దిపేటలోని మెడికల్ కాలేజీ ఆవరణంలో గల సర్వజనీన వైద్యశాల (బోధన దవాఖాన)ను గురువారం ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించనున్నారు.

పేదలకు ప్రభుత్వ వైద్యంపై భరోసా కల్పించడమే లక్ష్యంగా మంత్రి హరీశ్‌రావు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్సాన్‌పల్లి శివారులో మెడికల్ కళాశాల ఆవరణంలో 1000 పడకల దవాఖానను నిర్మించింది. రూ.236కోట్లతో జీ+5 విధానంలో నిర్మించగా, సిద్దిపేట జిల్లాతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఒకప్పుడు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్, కరీంనగర్‌కు వెళ్లిన ప్రజలకు నేడు సిద్దిపేటలోనే అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో ప్రజలు హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్లే బాధలు తప్పనున్నాయి. ఈ దవాఖాన ఏర్పాటుతో ప్రజలకు కిమోథెరపీ, రెడియోథెరపీ, క్యాత్ ల్యాబ్ అందుబాటులోకి రానుండగా, క్యాన్సర్, కిడ్నీ, గుండె వ్యాధుల ఉచితంగా వైద్యం అందించనున్నారు.

- గ్రౌండ్ ఫ్లోర్‌లో ఓపీడీ టీబీ/సీడీ, జనరల్ మెడిసిన్ ఆర్థోపెడిక్ జనరల్ సర్జరీ ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ రేడియాలజీతోపాటు ఐసీయూ ఏర్పాటు చేశారు.
- మొదటి అంతస్తులో ఓపీడీ, డెంటల్ డివిఎల్ సైక్రియాట్రిక్, ఈఎన్‌టీ ఆప్తమాలజీ సెంట్రల్ ల్యాబ్స్ డయాలసిస్ వార్డు ఐసీయూ సంబంధించి 77 పడకలు ఉండనున్నాయి.
- రెండో అంతస్తులో ఆర్థో వార్డుకు సంబంధించి 120 బెడ్లు, డీవీఎల్ వార్డుకు సంబంధించి 30 పడకలు, టీసీబీడీ వార్డుకు సంబంధించి 37 పడకలు, జనరల్ మెడిసిన్ వార్డు 60 పడకలు, జనరల్ వార్డులో 90 పడకలు మొత్తం 330 పడకలు ఉండనున్నాయి.
- మూడో అంతస్తులో ఈఎన్‌టీకి సంబంధించి 30 పడకలు, ఆప్తమాలజీ వార్డు 60 పడకలు, జనరల్ సర్జరీ వార్డు 210 పడకలు, సైకియాట్రిక్ వార్డు 30 బెడ్లు మొత్తం 330 పడకలు ఉండనున్నాయి.
- నాలుగో వార్డులో జనరల్ మెడిసిన్ వార్డుకు సంబంధించి 150 పడకలు, పేయింగ్ రూమ్స్ 30 పడకలు (14రూమ్‌లు) ఐసీయూ, ఐసీసీయూ, ఆర్ఐసీయూ పరిపాలన విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. మొత్తం ఈ వార్డులో 150 బెడ్లు 88 ఐసీయూ బెడ్లు ఉండనున్నాయి.
- ఐదో వార్డులో ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ 12 రూములు (ఈఎన్‌టీ ఆప్తల్ పోస్ట్ ఆపరేటివ్ వార్డు) సీఎస్ఎస్‌డీ, బ్లడ్ బ్యాంకు, ఐసీయూలకు సంబంధించి 138 పడకలు ఏర్పాటు చేశారు.

ఈ బోధన దవాఖానకు అనుబంధంగా ఇంటర్నెట్, రెసిడెంట్స్ 155 రూములు, 155 బెడ్లు, నర్సు హాస్టల్ కోసం 26 రూములు 78 బెడ్లు ఏర్పాటు చేశారు.

### ఉచిత సేవలు..

పెద్ద దవాఖానలో అందించే సేవలు అన్నీ ఉచితంగా లభించనున్నాయి. ఇందులో అందించే సేవలు ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ (పిల్లల విభాగం), ప్రసూతి, గైనకాలజీ, ఆర్థోపెడిక్ (ఎముకల చికిత్స, రీప్లేస్ మెంట్), ఆప్తమాలజీ (కంటి చికిత్స, సర్జరీలు), ఈఎన్‌టీ (చెవి, ముక్కు, గొంతు), సైకియాట్రిక్ (మానసిక వైద్యం), డెర్మటాలజీ (చర్మవ్యాధుల నివారణ), రెస్పిరేటరీ మెడిసిన్ (శ్వాసకోశ చికిత్స), అనస్థీషియా (పాముకాటు, క్రిమి సంహారక మందు బాధితులకు చికిత్స) డెంటల్ (దంతాలకు అన్నిరకాల చికిత్స), రేడియాలజికల్ సేవలు (సిటీ స్కాన్, అల్ట్రా సౌండ్, టిఫా, ఎక్స్‌రేలు, మామోగ్రఫీ టెస్టులు), ల్యాబ్ (బయోకెమిస్ట్రీ, పాథాలజీ, మైక్రోబయాలజీ విభాగాలు), ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ సేవలు, ఐసీయూ సేవలు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సేవలు, నవజాత శిశు సంరక్షణ విభాగం, పాలియేటివ్ కేర్ సెంటర్, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు కీమోథెరపీ సెంటర్, ఫిజియోథెరపీ, ఆరోగ్య మహిళా సేవలు, యాంటీ రెట్రోవైరల్ థెరపీ, డయాగ్నోస్టిక్ హబ్ (134 రకాల రక్త పరీక్షలు) చేయనున్నారు.

### వైద్య మంత్రిగా గొప్ప సంతృప్తినిస్తుంది



మనిషికి ఆరోగ్యం కంటే గొప్ప సంపద లేదు. సిద్దిపేట ప్రభుత్వ దవాఖానను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది. ప్రజలకు ఆర్థిక స్థోమత, సరైన వైద్యసేవలు అందుబాటులో లేకపోవడం హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి వ్యయ ప్రయాసాలకు గురైన సందర్భాలు ఎన్నో నా దృష్టికి వచ్చాయి. సిద్దిపేటలో అన్నిరకాల వైద్య సేవలు ఉచితంగా అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మెడికల్ కళాశాల మంజూరు చేయించుకున్నాం. అన్నిరకాల చికిత్సలు స్పెషలిస్ట్ వైద్యులతో 1000 పడకల సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మించడం వైద్య మంత్రిగా నాకు గొప్ప సంతృప్తినిచ్చింది.

**-తన్నీరు హరీశ్‌రావు,**
**ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి**

అటెండర్ కుర్చీలు





అవుట్ పేషెంట్ కౌంటర్

# బాధ్యతల స్వీకరణ

- ఇటీవల ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించబడిన బక్కి వెంకటయ్య
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

దుబ్బాక టౌన్, అక్టోబర్ 4 : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు బక్కి వెంకటయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ భవనంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేస్తానని, తన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానన్నారు. మంత్రి, ఎంపీ, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతల తెలిపారు.

**దుబ్బాక నుంచి తరలివెళ్లిన నాయకులు**

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బక్కి వెంకటయ్యకు దుబ్బాక నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన పదవీ బాధ్యతల కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రొట్టె రాజమౌళి, కౌన్సిలర్లు, ఆస యాదగిరి, ఆస స్వామి, మూర్తి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ద చీకోడ్ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, నాయకుడు గన్నె భూంరెడ్డి, అధికం బాలకిషన్‌గౌడ్, కొత్త కిషన్‌రెడ్డి, బానాల శ్రీనివాస్, నారాగౌడ్, మనోహర్‌రెడ్డి, గుండెల్లి ఎల్లారెడ్డి, బండిరాజు, సంజీవరెడ్డి, నగరం రవి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సద్ది రాజిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన నేతలు**

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 4 : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బక్కి వెంకటయ్యను బీఆర్ఎస్ నేతలు సాకి ఆనంద్, బత్తుల శ్రీనివాస్, గ్యాదరి భూమలింగం, భూమయ్య, కొమురయ్య, యాదగిరి హైదరాబాద్‌లో ఆయన్ను కలిసి శుభాకాంక్షలను తెలిపారు.



రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న దుబ్బాక బీఆర్ఎస్ నాయకులు



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను సన్మానిస్తున్న నాయకులు